# ప్రవక్త వద్దకు వహీ (దైవవాణి) ఎలా వచ్చేది?

عَنْ عَائِشَةَ أُمِّ الْمُؤْمِنِينَ ﵂ أَنَّ الْحَارِثَ بْنَ هِشَامٍ ﵁ سَأَلَ رَسُولَ اللهِ ﷺ فَقَالَ: يَا رَسُولَ اللهِ! كَيْفَ يَأْتِيكَ الْوَحْيُ؟ فَقَالَ رَسُولُ اللهِ ﷺ: **(أَحْيَانًا يَأْتِينِي مِثْلَ صَلْصَلَةِ الْجَرَسِ وَهُوَ أَشَدُّهُ عَلَيَّ فَيُفْصَمُ عَنِّي وَقَدْ وَعَيْتُ عَنْهُ مَا قَالَ وَأَحْيَانًا يَتَمَثَّلُ لِي الْمَلَكُ رَجُلًا فَيُكَلِّمُنِي فَأَعِي مَا يَقُولُ)** قَالَتْ عَائِشَةُ ﵂: وَلَقَدْ رَأَيْتُهُ يَنْزِلُ عَلَيْهِ الْوَحْيُ فِي الْيَوْمِ الشَّدِيدِ الْبَرْدِ فَيَفْصِمُ عَنْهُ وَإِنَّ جَبِينَهُ لَيَتَفَصَّدُ عَرَقًا.

77- ఆయిష రజియల్లాహు అన్హా ఉల్లేఖనం ప్రకారం: 'ప్రవక్తా! మీపై వహీ (దైవవాణి) ఎలా వస్తుంది'? అని హారిస్ బిన్ హిషాం రజియల్లాహు అన్హు అడిగారు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానమిచ్చారుః **"వహీ అవతరించినప్పుడు ఒక్కోసారి అది నాకు గంట మోతలా విన్పిస్తుంది. ఈ పరిస్థితి నాకు చాలా కష్టతరంగా ఉంటుంది. ఆ పరిస్థితి తొలిగి పోగానే నాకు చెప్పబడిన విషయాలు నా మేధలో నిక్షిప్తమయి పోతాయి. ఒక్కొక్కసారి వహీ తీసుకువచ్చే దూత నా వద్దకు మానవాకరంలో వచ్చి నాతో సంభాషిస్తారు. ఆయన చెప్పినది నేను గుర్తుంచుకుంటాను"**. పిదప ఆయిష రజియల్లాహు అన్హా ఇలా తెలిపారుః ఒకసారి తీవ్రమైన చలి ఉన్న రోజున ఆయన పై వహీ

అవతరిస్తుండగా చూశాను, వహీ అవతరణ పూర్తి అయిన తర్వాత ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం నుదుటి నుండి స్వేద బిందువులు రాలసాగాయి". (బుఖారి 22, ముస్లిం 2333).

*ఈ హదీసులో:*

మన ప్రవక్తపై వహీ రెండు రకాలుగా అవతరించేది. ఆ సందర్భంలో ఆయనకు చాలా కష్టం కలిగేది. అది దాని భారం, దాని విలువ మరియు గౌరవం కారణంగా. అల్లాహ్ ఖుర్ఆనులో ఇలా తెలిపాడు: ﴾**ఒకవేళ మేము ఈ ఖుర్ఆన్ ను ఏ పర్వతంపైనైనా అవతరింపజేస్తే, అది అల్లాహ్ భయం వల్ల క్రుంగిపోయి బ్రద్ధలైపోవటాన్ని నీవు చూస్తావు**﴿. (హష్ర్ 59: 21).

ఏదైనా పోలిక కారణంగా చెడ్డ విషయాన్ని ఉపమాణంగా ఇచ్చుట యోగ్యమైనదే. ఎలా అనగా గంట చెడ్డది అయినా కేవలం దాని శబ్దం ఉదాహరణ ఇవ్వబడింది.

దైవదూతలు అల్లాహ్ అనుమతితో మానవ రూపం దాల్చుతారని తెలిసింది. ఈ హదీసులో దైవదూత అంటే జిబ్రీల్ అలైహిస్సలాం .

వహీ అవతరణ సందర్భంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు శరీరం బరువు పెరిగినట్లు ఏర్పడేది. అది గొప్ప సంబోధన, గౌరవ వాక్యం మరియు వహీ భారం వల్ల మరియు ఆయన దాని పట్ల చూపే అధిక శ్రద్ధ వల్ల అలా ఏర్పడేది. ఇంత ఏర్పడినా అల్లాహ్ తమ ప్రవక్తపై కరుణ చూపి, సహాయం అందించి వహీ భారాన్ని మోయడాన్ని సులభం చేశాడు. లేకున్నట్లయితే దాని భారం ఎంతటిదో ఈ క్రింది ఆయతులో తెలుపబడింది. కాస్త గమనించండిః

﴾لَوْ أَنْزَلْنَا هَذَا الْقُرْآنَ عَلَى جَبَلٍ لَرَأَيْتَهُ خَاشِعًا مُتَصَدِّعًا مِنْ خَشْيَةِ اللهِ ...﴿.
[الحشر:٢١]

﴿ఒకవేళ మేము ఈ ఖుర్ఆన్ ను ఏ పర్వతంపైనైనా అవతరింప జేస్తే, అది అల్లాహ్ భయం వల్ల కృంగిపోయి బ్రద్దలైపోవటాన్ని నీవు చూస్తావు﴾. (హష్ర్ 59: 21).